ప్రజాశక్తి

మంగళవారం 14 అక్టోబర్ 2025

5

తూర్పుగోదావరి

సిఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ



సీతానగరం : రుడా చైర్మన్ బొడ్డు వెంకటరమణచౌదరి సిఫార్సు మేరకు ఐదుగురు లబ్ధిదారులకు మంజూరైన సిఎంఆర్ఎఫ్ చెక్కులను సోమవారం ఆయన అందజేశారు. మిర్తిపాడుకు చెందిన వాకలపూడి హనుమంతరావుకి రూ.1,13,193, సింగవరం గ్రామానికి చెందిన నాగోతు కృష్ణమూర్తికి రూ.82,950, సంగన వెంకటేశ్వర్లుకి రూ.56,910, సీతానగరం గ్రామానికి చెందిన పోలిపర్తి బంగారమ్మకి రూ.43,823, మునికూడలికి చెందిన ముసలపల్లి మహాలక్ష్మికి రూ. 30వేలు విలువ చేసే చెక్కులను ఆయన అందించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

భూసేకరణ నోటిఫికేషన్ సరికాదు

- అధికారుల అక్రమాలను అడ్డుకుంటాం
- సానుకూలంగా స్పందించకుంటే ఆందోళనలు ఉధృతం
- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు
- పోలవరం ఆర్ అండ్ ఆర్ కార్యాలయం ఎదుట గిరిజనుల ధర్నా

గిరిజనుల ర్యాలీ

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం ప్రతినిధి

గిరిజనుల స్వాధీనంలో ఉన్న భూములకు పోలవరం ప్రాజెక్టు కోసం భూసేకరణ నోటిఫికేషన్ ఇవ్వడం సరికాదని, ఈ నోటిఫికేషన్లు అక్రమాలను అడ్డుకుంటామని, గిరిజనుల పోరాటాలకు సిపిఎం సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు స్పష్టం చేశారు. ఈ అక్రమ నోటిఫికేషన్లను వ్యతిరేకిస్తూ బుట్టాయగూడెం, పోలవరం, జీలుగుమిల్లి మండలాల్లోని 20 గ్రామాల గిరిజనులు తూర్పుగోదావరి జిల్లా ధవళేశ్వరంలోని పోలవరం ప్రాజెక్టు అడ్మినిస్ట్రేటివ్ కార్యాలయం ఎదుట సోమవారం ధర్నా నిర్వహించారు. తొలుత సర్ ఆర్థర్ కాటన్ బ్యారేజీ సెంటర్ నుంచి కార్యాలయం వరకూ వారు ర్యాలీగా వెళ్లి కార్యాలయం గేటు ఎదుట ధర్నా నిర్వహించారు. సిపిఎం ఏలూరు జిల్లా కార్యదర్శి ఎ.రవి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వి.శ్రీనివాసరావు మాట్లాడారు. బుట్టాయగూడెం, పోలవరం, జీలుగుమిల్లి మండలాల్లో ఇప్పటి వరకూ భూసేకరణ కోసం ఐదు నోటిఫికేషన్లు ఇచ్చారన్నారు. ప్రతీ నోటిఫికేషన్లోనూ అ క్రమాలు చోటు చేసుకున్నాయని తెలిపారు. కనీసం గ్రామ సభలు కూడా నిర్వహించకుండానే వీటిని జారీ చేశారన్నారు. గిరిజనులు సాగులో ఉన్న భూములను భూస్వాముల పేరుతో రికార్డుల్లో నమోదు చేశారన్నారు. ఈ అక్రమాలను అడ్డుకున గిరిజనులకు న్యాయం చేయాలని కోరారు. తాజా నోటిఫికేషన్ను పరిశీలిస్తే అక్కడి అధికారులు భూ స్వాములతో కుమ్మక్కైనట్లు స్పష్టమవుతుందన్నారు. గిరిజనుల రక్షణ చట్టాలను అమలు చేయడంలో పాలనా యంత్రాంగం విఫలమవుతుందన్నారు. ప్రతి ఎకరాకు బహిరంగ విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. అధికారులు సానుకూలంగా స్పందించకపోతే భవిష్యత్తు కార్యాచరణను గిరిజనులు రూపొందించుకుంటారని, దీనికి సిపిఎం అండగా నిలుస్తుందన్నారు.

సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బి.బలరాం మాట్లాడుతూ గిరిజనులకు జరుగుతున్న అ న్యాయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు ధర్నాను నిర్వహించామన్నారు. ఈ సమస్యకు శాంతి యుతంగా పరిష్కారం చూపాలన్నారు. ఏలూరు జిల్లా కార్య దర్శి ఎ.రవి మాట్లాడుతూ గిరిజనులు తమ గోడు వెలిబుచ్చేందుకు తరలివచ్చారన్నారు. పరిష్కారం చూపకుంటే దేనికైనా వారు సిద్ధంగా ఉన్నారన్నారు. రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం.నాగమణి మాట్లాడుతూ వర్షాల నేపథ్యంలో వాగులు, వంకలు పొంగి రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడిందన్నారు. అయినప్పటికీ అన్యాయాన్ని ప్రశ్నించేందుకు గిరిజనులు ఎన్నో అడ్డంకులను దాటుకుని ఇక్కడకు వచ్చారన్నారు. ఇది వారి పోరాట పటిమకు దర్పణం పడుతుందన్నారు. న్యాయం జరిగే వరకూ పోరాటం కొనసాగిస్తామన్నారు. భవిష్యత్ పోరాటాలకు సిద్ధంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్.వెంకటరమణ, తూర్పుగోదావరి జిల్లా కార్యదర్శి టి.అరుణ్, బుట్టాయగూడెం మండల కార్యదర్శి తెల్లం రామకృష్ణ, పోలవరం మండల కార్యదర్శి కారం భాస్కరరావు, జీలుగుమిల్లి మండల కార్యదర్శి తెల్లం దుర్గారావు, సిపిఎం ఏలూరు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కె.శ్రీనివాస్, పి.రామకృష్ణ, తూర్పుగోదావరి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి. పవన్, జువ్వల రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

గిరిజనులకు న్యాయం చేస్తాం

వి.అభిషేక్, పోలవరం ప్రాజెక్టు అడ్మినిస్ట్రేటివ్ అధికారి

గిరిజనులకు ఎట్టి పరిస్థితుల్లోనూ అన్యాయం జరుగబోనీయనని పోలవరం ప్రాజెక్టు అడ్మినిస్ట్రేటివ్ అధికారి వి.అభిషేక్ తెలిపారు. నిరసన కార్యక్రమం వద్దకు ఆయన వచ్చి గిరిజనులతో మాట్లాడారు. వారి వినతులను స్వీకరించారు. సంబంధిత అధికారులతోసంబంధిత అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. దీంతో గిరిజనులు ఆందోళనను విరమించారు.

వినతిపత్రం అందిస్తున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు, గిరిజనులు

కరపత్రాలను ఆవిష్కరిస్తున్న కలెక్టర్

17 నుంచి ధాన్యం కొనుగోళ్లు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం రూరల్

జిల్లాలో రైతు సేవా కేంద్రాల ద్వారా ఈ నెల 17 నుంచి ధాన్యం కొనుగోళ్లు ప్రారంభించనున్నట్లు కలెక్టర్ కీర్తి చేకూరి తెలిపారు. జిల్లాలో మొత్తం 221 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు జెసి మేఘస్వరూప్ తెలిపారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఖరీఫ్ సీజన్ 2025-26 ధాన్యం సేకరణ సంబంధించిన కరపత్రాలు, పోస్టర్లను కలెక్టర్, జెసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కీర్తి చేకూరి మాట్లాడుతూ ఏ రైతు కూడా కనీస మద్దతు ధర కంటే తక్కువకు తన పంటను అమ్మాల్సిన అవసరం లేదన్నారు. దళారులు, మధ్యవర్తులు లేకుండా రైతు సేవా కేంద్రాల ద్వారానే ధాన్యం కొనుగోలు జరుగుతుందన్నారు. ప్రతి దశలో పారదర్శకత ఉండేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. రైతులు తప్పనిసరిగా తమ ధాన్యాన్ని రైతు సేవా కేంద్రాలు ద్వారా మాత్రమే విక్రయించాలని తెలిపారు. జెసి మేఘస్వరూప్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో నాణ్యత ప్రమాణాలను కచ్చితంగా పాటిస్తామన్నారు. అక్టోబర్ 17న ప్రజా ప్రతినిధుల సమక్షంలో జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో ఈ-పంటలో నమోదు చేసుకున్న రైతుల నుంచి మాత్రమే ధాన్యం కొనుగోలు చేస్తామన్నారు. ప్రతి రైతు కనీస మద్దతు ధర పొందేలా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. రైతులు ఎటువంటి ఇబ్బందులు ఎదురైనా కంట్రోల్ రూమ్ 1967 / 8309487151 నెంబర్లను సంప్రదించొచ్చన్నారు. నాణ్యత ప్రమాణాలకు లోబడే విధంగా తమ ధాన్యాన్ని సిద్ధం చేసుకోవాలని రైతులకు సూచించారు. ఆర్ఎస్కె జారీ చేసిన కూపన్ ఆధారంగా మాత్రమే ధాన్యం సేకరణ జరుగుతుందన్నారు. ధాన్యం విక్రయించిన మిల్లర్లను సంప్రదించాల్సిన అవసరం లేదన్నారు. ప్రభుత్వం జమ చేసే మొత్తంమంతా నేరుగా రైతు బ్యాంకు ఖాతాలో జమవుతుందన్నారు. గ్రేడ్-ఎ రకం క్వింటాల్ ధాన్యానికి రూ.2,389, సాధారణ రకానికి రూ.2,369 ధరను ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ఆర్ఎస్కెల్లో విధులు నిర్వహించే వ్యవసాయ సహాయకులు, సాంకేతిక సిబ్బంది, డేటా ఎంట్రీ ఆపరేటర్లు నిష్పక్షపాతంగా విధులు నిర్వహించాలన్నారు. రైతులకు స్పష్టమైన సమాచారం ఇవ్వడంలో విఫలమవ్వరాదన్నారు. కూపన్లు, షెడ్యూల్ వివరాలు, చెల్లింపులు, రవాణా సదుపాయాలు పూర్తిస్థాయిలో పర్యవేక్షించాలన్నారు. రికార్డులను సక్రమంగా నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ టి.సీతారామమూర్తి, జిల్లా పౌర సరఫరా అధికారి ఎ.పార్వతి, సివిల్ సప్లయిస్ జిల్లా మేనేజర్ బి.గణేష్‌కుమార్ పాల్గొన్నారు.

అగ్ని ప్రమాద బాధితురాలికి చేయూత

ప్రజాశక్తి-కడియం

కడియం పెద్ద చెరువు గట్టులో ఇటీవల జరిగిన అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయిన వద్ధురాలు తుమ్మా కాంతమ్మను బాధ్యతా సేవా సంస్థ ఆదుకుంది. సేవా సంస్థ అధ్యక్షులు, వైసిపి రాష్ట్రకార్యదర్శి గిరజాల బాబు బాధిత మహిళను సోమవారం పరామర్శించారు. దుస్తులు, బియ్యం, వంట సామగ్రి, నిత్యావసర సరుకులు అందించారు. బాబు మాట్లాడుతు ప్రభుత్వం తరఫున ఆమెను ఆదుకోవాలన్నారు. దాతలు, స్వచ్ఛంద సంస్థలు సాయం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు చిలుకూరి శ్రీనివాస్, షేక్ మహమ్మద్, సర్కార్ భాషా, పున్నమి రాజు వీర్రాజు, కడియం గణేష్, సూరిశెట్టి వెంకట్, కామిరెడ్డి దుర్గారావు, బైరశెట్టి బాబ్జి, రావిపాటి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

సాయం అందిస్తున్న బాధ్యత సేవా సంస్థ అధ్యక్షులు గిరిజాల బాబు

నేర చరిత కలిగిన 18 మంది గుర్తింపు : ఎస్‌పి

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

జిల్లాలో ఘాట్లు, తదితర ప్రాంతాల్లో స్పెషల్ డ్రైవ్ చేపట్టి 18 మంది నేరచరిత గల వ్యక్తులను గుర్తించామని ఎస్‌పి నరసింహకిశోర్ తెలిపారు. కొంతమంది యాచకులు రోడ్లపై మద్యం సేవించి ఉంటూ నేరాలకు పాల్పడుతున్న నేపథ్యంలో ఈ స్పెషల్ డ్రైవ్‌ను నిర్వహించామన్నారు. 193 మందిని గుర్తించామన్నారు. వారిలో 18 మందిపై నేర చరిత్ర ఉన్నట్లుగా గుర్తించామని, విచారణ అనంతరం వీరిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని, మిగిలిన 175 మందికి కౌన్సిలింగ్ నిర్వహించి వారి స్వగ్రామాలకు పంపించామన్నారు.

ఎంఎల్ఎకు బొకేను అందిస్తున్న అచ్చన్నదొర

తంటికొండ వెంకటేశ్వరస్వామి దేవస్థానం చైర్మన్‌గా అచ్చన్న దొర

ప్రజాశక్తి-గోకవరం

మండలంలోని తంటి కొండలో శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్‌గా బదిరెడ్డి అచ్చన్నదొరను నియమిస్తూ ప్రభుత్వం జిఒ విడుదల చేసింది. సోమవారం జగ్గంపేట ఎంఎల్‌ఎ క్యాంప్ కార్యాలయంలో ఎంఎల్ఎ జ్యోతుల నెహ్రూను, టిడిపి కాకినాడ జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్‌ను ఆయన మర్యాదపూర్వకంగా కలిసి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా అచ్చన్న దొర మాట్లాడుతూ ఎంఎల్‌ఎ నెహ్రూ సహకారంతో తంటికొండ దేవస్థానం పునర్నిర్మాణం చేస్తామన్నారు. యాత్రికులకు ఎలాంటి అసౌకర్యం కలుగ కుండా చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతి శనివారం దేవస్థానానికి వచ్చే యాత్రికులకు అన్న ప్రసాదం అందిస్తున్నామని తెలిపారు. కార్తీకమాసంలో ప్రతి రోజూ అన్నదానం నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో దాసరి సీతారామకృష్ణ, మలిరెడ్డి సిరి, గోకవరం టౌన్ టిడిపి అధ్యక్షులు పైలా శ్రీను, తంటికొండ దేవస్థానం బోర్డు సభ్యులు బొట్టా రామకృష్ణ, చప్పిడి పెంటరాజు, చింతల నాగేశ్వరరావు పాల్గొన్నారు.

జిఎస్‌టి 2.0తో సామాన్యులకు ఊరట

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

జిఎస్‌టి 2.0తో సామాన్యులకు ఊరట కలుగుతుందని కలెక్టర్ కీర్తి చేకూరి అన్నారు. 'సూపర్ జిఎస్‌టి- సూపర్ సేవింగ్స్' ప్రచార కార్యక్రమంలో భాగంగా నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో సోమవారం వై.జంక్షన్ నుంచి పుష్కర్ ఘాట్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని జెండా ఊపి ఆమె ప్రారంభించారు. అనంతరం జిఎస్‌టి 2.0 వల్ల కలిగే లాభాలను వివరించారు. స్వదేశీ, మేక్ ఇన్ ఇండియా నినాదాలకు ప్రత్యక్షంగా జిఎస్‌టి సంస్కరణలు పెద్ద ఎత్తున తోడ్పడతాయన్నారు. గ్లోబల్ బ్రాండ్లుగా భారతీయ ఉత్పత్తులు పోటీ పడేందుకు పెద్ద ఎత్తున ఆస్కారం కలుగుతుందన్నారు. అనంతరం పుష్కర ఘాట్ వద్ద పొదుపు సంఘాల మహిళలతో స్వదేశీ వస్తువుల ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమంలో ఎంఎల్ఎ ఆదిరెడ్డి శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ప్రధానమంత్రి, ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి చొరవతో అందుబాటులోకి వచ్చిన జీఎస్టీ సంస్కరణల ఫలాలతో సామాన్యులకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. వ్యక్తిగత ఆరోగ్య బీమా ప్రీమియంపై 18 శాతం ఉన్న జిఎస్‌టిని పూర్తిగా తొలగించారన్నారు. కూటమి నేతలు కూడా సూపర్ జీఎస్టీ ప్రయోజనాలను ఇంటింటికీ తీసుకెళ్లేలా కరపత్రాల ద్వారా నగర ప్రజలకు విస్తత అవగాహన కలిగిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ పివి.రామలింగేశ్వర్, డిప్యూటీ కమిషనర్ ఎస్.వెంకటరమణ, కమర్షియల్ ట్యాక్స్ అధికారి రత్న కుమార్, సెక్రటరీ జి.శైలజావల్లి, డిప్యూటీ సిటీ ప్లానర్ నాయుడు, ఎంహెచ్ఒ వినూత్న, మెప్మా పీడీ టి.కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

ర్యాలీని ప్రారంభిస్తున్న కలెక్టర్ కీర్తి చేకూరి

నకిలీ మద్యంపై వైసిపి నిరసన

ప్రజాశక్తి - యంత్రాంగం

నకిలీ మద్యాన్ని నియంత్రించాలంటూ వైసిపి ఆధ్వర్యంలో జిల్లాలో పలుచోట్ల నిరసనలు జరిగాయి. బెల్టు షాపులను అరికట్టాలని, మద్యాన్ని నియంత్రించాలని నినదించారు.

రాజమహేంద్రవరం రూరల్ : నకిలీ మద్యాన్ని నియంత్రించాలంటూ వైసిపి ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు. పలు ప్లకార్డులను ప్రదర్శించారు. ఈ సందర్భంగా వైసిపి జిల్లా అధ్యక్షుడు మాజీ మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ మాట్లాడారు. కూటమి అధికారంలోకొచ్చాక మద్యం ఏరులై పారుతుందన్నారు. బెల్టు షాపులను అరికట్టాలని, మద్యం అధిక ధరలను నియంత్రించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకులు పాల్గొన్నారు.

దేవరపల్లి : కూటమి అధికారంలోకొచ్చాక మద్యం ఏరులై పారుతుందని మాజీ హోం మంత్రి తానేటి వనిత విమర్శించారు. బెల్టు షాపులను అరికట్టాలని, మద్యం అధిక ధరలను నియంత్రించాలంటూ ఎక్సైజ్ సిఐకు సోమవారం వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ఒక్కొక్క గ్రామంలో సుమారు 10 నుంచి 15 బెల్ట్ షాపులు నిర్వహిస్తున్నారన్నారు. అధికార పార్టీకి చెందిన నాయకులే వీటిని నిర్వహించడం బాధాకరమన్నారు. గుడి బడి తేడా లేకుండా మద్యాన్ని అమ్ముతున్నారన్నారు. అంతేకాకుండా మద్యాన్ని అధిక రేట్లకు అమ్ముతూ మందుబాబుల జేబులు గుల్ల చేస్తున్నారన్నారు. వీటిపై చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో దేవరపల్లి ఎంపిపి కెవికె.దుర్గారావు, వైసిపి నాయకులు వెల్లంకి సుబ్రహ్మణ్యం, వెలగ శ్రీరామ్మూర్తి, మోహన్ అప్పారావు వైసిపి కార్యకర్తలు పాల్గొన్నారు

నిడదవోలు : రాష్ట్రంలో నకిలీ మద్యాన్ని అరికట్టి, ప్రజల ప్రాణాలు కాపాడాలని, నకిలీ మద్యం దందాపై సిబిఐ దర్యాప్తు చేయించాలని డిమాండ్ చేస్తూ నిడదవోలు ఎక్సైజ్ కార్యాలయం వద్ద వైసిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి, మాజీ ఎమ్మెల్యే జి.శ్రీనివాస్‌నాయుడు ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. అనంతరం ఎక్సైజ్ సిఐ జయరాజ్ సతీష్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నిడదవోలు కొవ్వూరు పరిశీలకులు గిరజాల బాబు, పట్టణ అధ్యక్షులు కామిశెట్టి సత్తిబాబు, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బూరుగుపల్లి సుబ్బారావు,కౌన్సిలర్లు, మహిళా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్లకార్డులతో కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహిస్తున్న వైసిపి శ్రేణులు

వామపక్షాలు, ప్రజా, మహిళ, యువజన సంఘాల నాయకుల సంఘీభావం

ప్రజా పోరాటం వల్లే బార్ తొలగింపు

ప్రజాశక్తి - నిడదవోలు

ప్రజా పోరాటంతోనే చైతన్య బార్, రెస్టారెంట్‌ను తొలగించారని, ఇది ప్రజల విజయమని పలువురు వక్తలు అన్నారు. జగ్జీవన్‌రామ్ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు బి.రాజేశ్వరరావు అధ్యక్షతన సోమవారం నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో పలువురు మాట్లాడారు. వామపక్షాలు, బిఎస్‌పి, ఐద్వా, దళిత, ప్రజా సంఘాలు, డాక్టర్ బిఆర్.అంబేద్కర్ జగీజవన్‌రామ్ సేవాసమితి, ఎంఆర్‌పిఎస్ ఆధ్వర్యంలో స్థానికులు చేసిన ఐక్య పోరాట ఫలితం బార్ తొలగింపు అన్నారు. భవిష్యత్‌లో ఎంవి.నగర్ కాలనీ, ఎన్‌టిఆర్ కాలనీ, సుబ్బరాజు పేట, సింగవరం, తీరుగూడెం ప్రాంతంలో బార్‌లు, మద్యం దుకాణాలు, బెల్టు షాపులు ఉండటానికి వీలులేదన్నారు. మద్యం వ్యాపారులు ఇక్కడ పెట్టే ఆలోచన చేయరాదన్నారు. ఈ సమస్యపై త్వరలో మంత్రి కందుల దుర్గేష్, ఎపి స్కిల్ డెవలప్‌మెంట్ చైర్మన్ బూరుగుపల్లి శేషారావు, కలెక్టర్ కీర్తి చేకూరిని కలిసి వినతి పత్రాలు అందించాని రౌండ్ టేబుల్ సమావేశం తీర్మానించింది ఈ కార్యక్రమంలో ఐద్వా నాయకులు డి.దయామణి, కౌన్సిలర్ పిట్టా పద్మావతి, పి.రామలక్ష్మి, ప్రశాంతి, సిపిఎం నాయకులు జువ్వల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

సంతకాలు సేకరిస్తున్న కాంగ్రెస్ నాయకులు

బిజెపి సర్కారుకు వ్యతిరేకంగా సంతకాల సేకరణ

ప్రజాశక్తి - నిడదవోలు

అప్రజాస్వామికంగా గద్దెనెక్కిన బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిడదవోలు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కో-ఆర్డినేటర్ మేడవరపు భద్రం దొర ఆధ్వర్యంలో సోమవారం సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం, ఎలక్షన్ కమిషన్ కుమ్మక్కై ప్రజాస్వామ్యన్నీ ఖూనీ చేస్తూ, రాజ్యాంగానికి తూట్లు పొడుస్తూ దొంగ ఓట్లతో అధికారంలోకి వచ్చిందన్నారు. అయినా నిస్సిగ్గుగా నియంత పాలన చేస్తున్న బిజెపి తక్షణమే ప్రజలకు క్షమాపణ చెప్పాలన్నారు. అంతేకాకుండా ప్రజలకు భద్రత, దేశానికి రక్షణ ఒక్క కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి చిన్నం మురళీకృష్ణ, యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు షేక్ బషీర్, ఎస్‌సి విభాగం అధ్యక్షుడు కాకి కిషోర్, అన్వర్ ఖాన్, గుర్రం రమేష్ తదితరులు పాల్గొన్నారు

ఇనుగంటివారిపేటలో ఉపాధి గ్రామ సభ

ప్రజాశక్తి - సీతానగరం

స్థానిక ఇనగంటి వారి పేటలో సోమవారం 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఉపాధి హామీ గ్రామ సభను విజయవంతంగా నిర్వహించారు. ఎపిఒ సత్యవతి ఆధ్వర్యంలో జరిగిన ఈ గ్రామ సభలో రాబోయే సంవత్సరానికి సంబంధించిన కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేశారు. లేబర్ బడ్జెట్‌కు అనుగుణంగా గ్రామ సభలో మొత్తం 25 కాలువ పనులు, 2 ఫారం పాండ్స్, 5 కంపోస్ట్ పిట్లను చేపట్టడానికి గుర్తించారు. జాబ్ కార్డులు కలిగి ఉన్న ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఈ-కేవైసీ చేయించుకోవాలని ఎపిఒ సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి సత్యం మదన్‌మోహన్‌బాబు, పంచాయతీ కార్యదర్శి విఠల్, ఉపాధి హామీ సిబ్బంది, స్థానిక కూటమి నాయకులు, పాల్గొన్నారు.

కార్టూ'నిజం'



గోపాలపురంలో భారీ వర్షం

ప్రజాశక్తి - గోపాలపురం

గోపాలపురం మండలంలో సోమవారం ఉదయం నాలుగు గంటల పాటు భారీ వర్షం కురిసింది. ఈ వర్షానికి లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. మండలంలో 52.2 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. గోపాలపురం, వాదాలకుంట, కోమటికుంట పలు గ్రామాలు, పొలాలు నుంచి వర్షపు నీరు భారీగా రావడంతో గోపాలపురంలోని లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. చెరువులు సైతం పొంగాయి. ఆర్ అండ్ బి రోడ్లను ఆనుకుని ఉన్న డ్రెయినేజీలు ఆక్రమణకు గురికావడంతో వరద నీరు రోడ్లపై ప్రవహించింది. ఉప్పరగూడెంలో డ్రెయినేజీపై ట్రాన్స్ ఫార్మర్ కోసం ఏర్పాటు చేసిన సిమెంట్ దిమ్మలు కోతకు గురయ్యాయి. అవి కూలిపోయే ప్రమాదం ఉందని ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. ఉప్పరగూడెంలో ఇళ్లల్లోకి వర్షపు నీరు చేరింది.

వర్షపునీటితో కాలువలా మారిన రహదారి

బాధ్యతలు స్వీకరించిన ఉపాధ్యాయులు

ప్రజాశక్తి - చాగల్లు

మండలంలో నలుగురు నూతన ఉపాధ్యాయులు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. చాగల్లు ఉన్నత పాఠశాల, చిక్కాల ఉన్నత పాఠశాల, ఉలవలపల్లి ఉన్నత పాఠశాలల్లో ముగ్గురు పీడీ టీచర్లుగా విధుల్లో చేరారు. చాగల్లులోని అశోక్ నగరం ఎంపిపి స్కూల్లో ఒకరు చేరారని ఎంఇఒ-1 కెవిఎస్.రామాంజనేయులు తెలిపారు.

గోపాలపురం : మెగా డిఎస్‌సిలో నియమితులైన కొత్త ఉపాధ్యాయులు సోమవారం ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. మండలంలో ప్రైమరీ, యూపీ స్కూల్ కి సంబంధించి 27 మంది ఉపాధ్యాయులు జాయిన్ అయ్యారు.9 హైస్కూల్స్‌కు సంబంధించి 43 మంది స్కూల్ అసిస్టెంట్లు వారికి కేటాయించిన పాఠశాలలో విధుల్లో చేరారు.. ముందుగా ఎంఇఒ కార్యాలయంలో నూతనంగా వచ్చిన సుమారు 70 మందికి అపాయింట్‌మెంట్ లెటర్లను ఎంఇఒలు జి.శ్రీనివాసరావు, ఎ.మహేశ్వరరావు అందజేశారు.

దేవరపల్లి : మండల పరిధిలో ప్రభుత్వం నియమించిన 34 మంది నూతన ఉపాధ్యాయులు సోమవరం బాధ్యతలు స్వీకరించారు. ఇందులో ఉన్నత పాఠశాలలకు 30 మంది, ప్రాథమిక పాఠశాలలకు నలుగుగురు ఉపాధ్యాయులు ఉన్నారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారులకు వారికి అభినందనలు తెలిపారు. విద్యార్థులను మంచి పౌరులుగా తీర్చిదిద్దాలని ఎంఇఒలు మాణిక్యం తిరుమలదాస్, కెఆర్‌ఆర్‌ఎస్‌వి.అప్పారావు ఆకాంక్షించారు.

పేద విద్యార్థికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి - కడియం

పేద విద్యార్థికి టివిసి చారిటబుల్ ట్రస్టు సోమవారం ఆర్థిక సాయాన్ని అందించింది. సంపాదించిన దాంట్లో కొంతశాతాన్ని వెచ్చించి సేవా కార్యక్రమాలు చేపట్టడం ద్వారా సంతృప్తి చెందుతున్నట్టు ట్రస్ట్ అధ్యక్షులు, నర్సరీ అధినేత తాడాల చక్రవర్తి అన్నారు. రాజమహేంద్రవరంలో ఒక నిరుపేద విద్యార్థి భరత్ ఫీజులు చెల్లించలేక ఇబ్బందులు పడుతున్నట్టు తెలిసిందన్నారు. దీంతో విద్యార్థికి తమ ట్రస్టు ద్వారా ఆర్థిక సాయం అందించామన్నారు. భవిష్యత్‌లో కూడా విద్యాభ్యాసం కోసం తన సహకారం ఉంటుం దన్నారు. ఈ సందర్భంగా తనకు సహకారం అందించిన ట్రస్టు అధినేత చక్రవర్తికి విద్యార్థి భరత్ కృతజ్ఞతలు తెలిపాడు.

విద్యార్థికి సాయం అందిస్తున్న తాడాల చక్రవర్తి

నేరాలు ఘోరాలు

అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి

ప్రజాశక్తి-గోకవరం

గోకవరంలోని ఆర్అండ్ఆర్ కాలనీ ప్లాట్‌ఫామ్‌పై వ్యక్తి అనుమానాస్పదంగా మృతి చెందాడు. మృతుడు ఖమ్మం జిల్లా కల్లూరు మండలం చిన్న కోరుకొండ గ్రామానికి చెందిన రెడ్డి నరసింహారావు(39)గా పోలీసులు గుర్తించారు. భార్యతో విభేదాల నేపథ్యంలో ఆయన గోకవరం వచ్చాడు. పరిసర గ్రామంలో హోమ్‌నీడ్స్ వ్యాపారం చేస్తున్నాడు. సోమవారం అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. పోలీసులు ఘటనా ప్రాంతాన్ని పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేశామని ఎస్ఐ పవన్‌కుమార్ తెలిపారు.

అట్రాసిటీ కేసులో ఇద్దరు అరెస్ట్

ప్రజాశక్తి - సీతానగరం

ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటీ కేసులో ఇద్దరు నిందితులను సీతానగరం పోలీసులు సోమవారం అరెస్టు చేశారు. రఘుదేవపురం గ్రామానికి చెందిన సామంతి దుర్గాప్రసాద్ సెప్టెంబర్ 3న రఘుదేవపురం గ్రామంలో బూరుల వారి గుడి వద్ద వీర ఏసురాజుకు డబ్బులు ఫోన్ పే చేయడానికి బండికి స్టాండ్ వేశారు. అక్కడ నిలబడి ఫోన్ పే చేస్తుండగా అదే గ్రామానికి చెందిన తాడి దుర్గా సిద్దా కోటేశ్, సూరి లక్ష్మణ్ కలిసి దుర్గాప్రసాద్‌ను కులం పేరుతో దూషించారు. అతని భార్య పట్ల అసభ్యకరంగా మాట్లాడారు. అంతేకాకుండా వారిపై దాడికి పల్పడ్డారు. ఈ మేరకు దుర్గాప్రసాద్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు సీతానగరం ఎస్ఐ రామ్‌కుమార్ నిందితులైన సిద్దా కోటేశ్, సూరి లక్ష్మణ్‌పై ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటీ కేసు నమోదు చేశారు. సోమవారం నార్త్ జోన్ డిఎస్‌పి శ్రీకాంత్ విచారణ జరిపి నిందితులను అరెస్టు చేశారు. వీరిని కోర్టులో హాజరుపరుస్తామని ఎస్ఐ రామ్‌కుమార్ తెలిపారు.

కాలేజీ బస్సును ఢీకొన్న వ్యాన్

13 మంది విద్యార్థులకు స్వల్పగాయాలు

ప్రజాశక్తి -దేవరపల్లి

మండలంలో కృష్ణంపాలెం వద్ద సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో 13 మంది విద్యార్థులకు స్వల్ప గాయాలయ్యాయి. పోలీసులు తెలిపిన వివరాల మేరకు తాడేపల్లిగూడెంలోని శ్రీ వాసవి ఇంజినీరింగ్ కళాశాలకు చెందిన బస్సులు ఎప్పటిలానే విద్యార్థులను ఎక్కించుకుని బయలుదేరింది. ఈ బస్సు కృష్ణంపాలెం వద్దకు చేరుకునే సరిగా బొలెరో వాహనం వేగంగా వచ్చి ఢీకొంది. ఈ ప్రమాదంలో బస్సులో 13 మంది విద్యార్థులకు స్వల్ప గాయాలయ్యాయి. వీరిని స్థానికులు వెంటనే దేవరపల్లి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ప్రమాదం జరిగిన సమయంలో బస్సులో 50 మంది వరకూ విద్యార్థులు ఉన్నారు. ఈ ప్రమాదంలో బొలెరో వాహన డ్రైవర్‌కు తీవ్ర గాయాలు అయ్యాయి, క్లీనర్‌కు స్వల్ప గాయాలతో బయటపడ్డాడు. తీవ్రంగా గాయపడ్డ డ్రైవర్‌ను రాజమహేంద్రవరంలోని ఓ ప్రయివేటు ఆసుపత్రికి తరలించారు. ప్రమాదానికి కారణమైన బొలేరో వాహనం నుజ్జునుజ్జయ్యింది. దేవరపల్లి పోలీసులు ఘటనా ప్రాంతాన్ని పరిశీలించి కేసు నమోదు చేశారు

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

ప్రజాశక్తి-గండేపల్లి

మండలంలోని రామేశ్వరంపేటలో ఆదివారం రాత్రి బైకు ఢీకొనడంతో ఒక వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. అనకాపల్లి జిల్లా అచ్యుతాపురానికి చెందిన గెడ్డం త్రిమూర్తులు (38) సూరంపాలెం ఆదిత్య కాలేజ్ క్యాంటీన్‌లో కూలి పని చేసుకుని జీవిస్తున్నాడు. రామేశంపేట సెంటర్ నుంచి కాలేజీకి నడుచి వెళుతుండగా రాత్రి 9 గంటల సమయంలో వెనుక నుంచి ఒక బైకు వేగంగా ఢీ కొట్టింది. తలకు బలమైన గాయం కావడంతో త్రిమూర్తులు అక్కడికక్కడే మృతి చెందాడు. ఆయన భార్య కృష్ణవేణి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ శివనాగు తెలిపారు.

షేర్ మార్కెట్ పేరుతో మోసం

ప్రజాశక్తి-రాజానగరం

షేర్ మార్కెట్లో ఎక్కువ డబ్బులు వస్తాయని చెప్పి ట్రేడింగ్ అమౌంట్ యాప్‌తో రూ.74,36,403 నగదు మాయమైందని కొంతమూరుకు చెందిన కాదా ఉమాకాంత్ రాజానగరం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దీనిపై ఎస్ఐ జివివి సత్యనారాయణతెలిపిన వివరాలు ఆటోమోటివ్ ప్రైవేట్ లిమిటెడ్‌లో ఉమాకాంత్ అకౌంటెంట్ మేనేజర్‌గా పనిచేస్తున్నాడు. స్టాక్ మార్కెట్ ట్రేడింగ్ ఫేస్ బుక్ ద్వారా సర్వత్ ట్రేడింగ్ యాప్ లింక్ ఓపెన్ చేసి పెట్టుబడి పెట్టి డిమేట్ అకౌంట్ ఓపెన్ చేశాడు. పలు దఫాలుగా రూ.74,36,403 పెట్టుబడి పెట్టాడు. అయితే ఈ అమౌంట్ మెత్తం ఫ్రీజ్ జరిగిందని మరలా రూ.58.55లక్షలు వేయాలని చెప్పడంతో పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు చెప్పారు. విచారణ చేపట్టి కేసు నమోదు చేశామన్నారు.

బాలికల దినోత్సవంలో పాల్గొన్న వైద్యాధికారి, సిబ్బంది

సామాజిక బాధ్యతగా ఆడ పిల్లల సంరక్షణ

ప్రజాశక్తి - సీతానగరం

ఆడపిల్లల రక్షణ సామాజిక బాధ్యత అని పిహెచ్‌సి వైద్యాధికారి కె.శైలజారాణి అన్నారు. సీతానగరం కస్తూరిబా గాంధీ జాతీయ స్మారక ట్రస్ట్‌లో సోమవారం అంతర్జాతీయ బాలికల దినోత్సవాన్ని నిర్వహించారు. ఆశ్రమ ప్రతినిధి జి.సుశీల అధ్యక్షతన ఆడపిల్లలను రక్షిద్దాం అనే అంశంపై అవగాహన కల్పించారు. బాలికలకు, వారి తల్లిదండ్రులకు, స్థానిక ప్రజలకు ఆడపిల్లల సంరక్షణ, అభివృద్ధిపై సమగ్ర అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ శైలజరాణి మాట్లాడారు. ఆడపిల్లల పట్ల వివక్ష చూపరాదన్నారు. మగ పిల్లలతో సమానంగా జీవన అవకాశాలు, విద్యావకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సీతానగరం ప్రభుత్వ కళాశాల తెలుగు అధ్యాపకురాలు ఎం.సుధామయి, ఎంపిహెచ్ఇఒ వైఎస్.రాయుడు, పిహెచ్ఎన్ కె.ఆదిలక్ష్మి, సూపర్‌వైజర్ కె.సుధాకర్, హెల్త్ అసిస్టెంట్ పి.నందీశ్వరరావు, ఎఎన్ఎంలు పాల్గొన్నారు.

సమస్యల సత్వర పరిష్కారానికి చర్యలు

అదనపు కమిషనర్ రామలింగేశ్వర్

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ పి.వి.రామలింగేశ్వర్ అధికారులకు సూచించారు. సోమవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో పిజిఆర్ఎస్‌ను నిర్వహించారు. మొత్తం 14 మంది నుంచి అర్జీలు స్వీకరించారు. వీటిలో ఇంజినీరింగ్‌కి సంబంధించి 4, రెవెన్యూకి సంబంధించి ఒకటి, టౌన్ ప్లానింగ్‌కి సంబంధించి 4, పబ్లిక్ హెల్త్‌కి సంబంధించి 2, వార్డు సచివాలయాలకు సంబంధించి 2, మెప్మాకి సంబంధించి ఒకటి ఉన్నాయన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అర్జీల విషయంలో పూర్తి స్పష్టతతో వ్యవహరించాలన్నారు. ఫిర్యాదులు తమ పరిధిలోనివి కానప్పుడు వెంటనే సంబంధిత శాఖకు ఎండార్స్ చేసి పంపాలని ఆదేశించారు. అర్జీకి సంతృప్తికర పరిష్కారం చూపినప్పుడే ఆన్ లైన్ పోర్టల్‌లోని సిటిజన్ బెనిఫిట్ ఆప్షన్‌లో నమోదు చేయాలన్నారు. సమస్య పరిష్కార అంశం ప్రభుత్వ పరిధిలో ఉంటే సిటిజన్ ఎట్ టుబి బెనిఫిటెడ్‌గా చూపాలన్నారు. తమ సమస్యల పరిష్కారానికి ఒకసారి నగరపాలక సంస్థ కార్యాలయానికి వచ్చే వారు మరోమారు అదే సమస్యతో తిరిగి రాకూడదన్నారు. 24 గంటలలో గడువు ముగిసే పిటిషన్లు బియాండ్ ఎస్ఎల్ఎలోకి వెళ్లకుండా ముందుగానే పరిష్కరించాలన్నారు. అలాగే 1100 టోల్ ఫ్రీ నెంబర్‌కు ఫోన్ చేసి అర్జీల స్థితిగతులను ప్రజలు తెలుసుకోవచ్చన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ ఎస్.వెంకటరమణ, సెక్రటరీ జి.శైలజావల్లి, ఎస్ఈ(ఇంఛార్జి) రీటా, ఎంహెచ్ఓ వినూత్న, డిప్యూటీ సిటీ ప్లానర్ నాయుడు, మేనేజర్ ఎండి అబ్దుల్ మలిక్, రెవిన్యూ అధికారి సిహెచ్ శ్రీనివాసరావు, హెచ్ఓడీలు, అధికారులు పాల్గొన్నారు.

అర్జీలు స్వీకరిస్తున్న అదనపు కమిషనర్ రామలింగేశ్వర్

పిజిఆర్ఎస్‌లో 137 అర్జీల స్వీకరణ

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం రూరల్

కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన పిజిఆర్ఎస్‌లో 137 అర్జీలు స్వీకరించామని కలెక్టర్ కీర్తి చేకూరి తెలిపారు. అత్యధికంగా రెవెన్యూకు సంబంధించి 48, పంచాయత్ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖకు సంబంధించి 34 అర్జీలు అందాయన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. పిజిఆర్ఎస్ ద్వారా అందిన అన్ని అర్జీలను సంబంధిత శాఖలకు వెంటనే పంపించి, పరిష్కార మార్గాలను చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో జెసి వై.మేఘస్వరూప్, జిల్లా రెవెన్యూ అధికారి టి.సీతా రామమూర్తి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు కె.భాస్కర్‌రెడ్డి, నార్త్ జోన్ డిఎస్‌పి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

'ఒక కుటుంబం ఒక పారిశ్రామికవేత్త' బ్రోచర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం రూరల్

'ఒక కుటుంబం ఒక పారిశ్రామికవేత్త' బ్రోచర్‌ను కలెక్టరేట్‌లో సోమవారం కలెక్టర్ కీర్తి చేకూరి, జెసి మేఘస్వరూప్ సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కీర్తి చేకూరి మాట్లాడుతూ జిల్లాలోని అన్ని పట్టణ స్థానిక సంస్థల స్థాయిలో స్వయం సహాయక సంఘాల సభ్యులు, వారి కుటుంబాలకు స్థిరమైన జీవనోపాధి యూనిట్లు ఏర్పాటు చేసే దిశగా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. మొదటి దశలో ప్రతి సిటీ లెవెల్ ఫెడరేషన్‌కి నాలుగు యూనిట్లు ఏర్పాటు చేయాలన్నారు. అందులో మూడు కొత్త యూనిట్లు, ఒక అప్‌గ్రేడేషన్ యూనిట్ ఉండేలా చూడాలని కలెక్టర్ సూచించారు. అదనంగా ప్రత్యేక ప్రాజెక్టుల్లో భాగంగా డిజి లక్ష్మి ప్రాజెక్ట్ మరియు ప్రధాన్ మంత్రి సూర్య ఘర్ ప్రాజెక్టను కూడా అమలు చేయలని కలెక్టర్ ఆదేశించారు. పట్టణ పేద కుటుంబాలకు స్థిరమైన ఆదాయం లభించడానికి ప్రతి స్వయం సహాయక సంఘం నుంచి కనీసం ఒక పారిశ్రామికవేత్తను అభివృద్ధి చేయడం లక్ష్యంగా పెట్టుకోవాలన్నారు. జిల్లాలోని అధికారులు సమన్వయంతో ముందుకు సాగి నిర్ణయించిన సమయ పట్టికలో ఈ యూనిట్లను గ్రౌండ్ చేయాలన్నారు. 'పారిశ్రామిక యూనిట్లు విజయవంతంగా నిలబడటానికి సాంకేతిక మద్దతు, బ్యాంకు రుణ సదుపాయాలు, అవగాహన కార్యక్రమాలు నిరంతరంగా కొనసాగించాలన్నారు. మెప్మా రూపొందించిన ఎంటర్ ప్రెన్యూర్‌షిప్ యాక్షన్ ప్లాన్ ప్రకారం, జిల్లాలోని పారిశ్రామిక యూనిట్లను 45 రోజుల్లోపు గ్రౌండ్ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందన్నారు. దరఖాస్తు నుంచి యూనిట్ స్థాపన వరకు మొత్తం ప్రక్రియలో రిసోర్స్ పర్సన్స్, కమ్యూనిటీ ఆర్గనైజర్లు, సిటీ మిషన్ మేనేజర్లు, టౌన్ ఇంజినీర్లు, పీడీలు బాధ్యతలను సక్రమంగా నిర్వహించాలన్నారు. 31 సంస్థల ద్వారా 51 రకాల యూనిట్ల స్థాపనకు ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. జెసి మేఘా స్వరూప్ మాట్లాడుతూ 'ఒక కుటుంబం ఒక పారిశ్రామికవేత్త' కార్యక్రమం ద్వారా స్వయం సహాయక సంఘాల మహిళలు ఆర్థికంగా బలోపేతం అవుతారన్నారు. అధికారులు, బ్యాంకులు, మద్దతు సంస్థలు సమిష్టిగా పనిచేస్తే ఈ ప్రాజెక్ట్ స్థిరమైన మార్పు తీసుకొస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రూరల్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ టి.సీతారామ మూర్తి, మెప్మా పీడీ టి.కనకరాజు, జిల్లా ప్రాజెక్ట్ అసిస్టెంట్ మేనేజర్ పి.శ్రీదేవి, మెప్మా రిసోర్స్ పర్సన్‌లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ కీర్తి చేకూరి

ఎండు తెగులుకు రసాయన ఎరువులు లేవు

ప్రజాశక్తి - సీతానగరం

ఎండు తెగులుకు రసాయన ఎరువులు లేవని మార్టేరు వ్యవసాయ పరిశోధన సంస్థ శాస్త్రవేత్త మానుకొండ శ్రీనివాసరావుయ తెలిపారు. సోమవారం చినకుండేపూడి రైతు సేవా కేంద్రంలో రైతులు, గ్రామ నాయకులతో వ్యవసాయ శాఖ అధికారులు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వరి పంటలో అధికంగా వ్యాప్తి చెందుతున్న బ్యాక్టీరియా ఎండు తెగులు గురించి దీని నివారణ చర్యలు గురించి వ్యవసాయ అధికారులు వివరించారు. అధిక నత్రజని వాడటం వల్ల ఈ తెగులు త్వరగా వ్యాప్తి చెందుతుందన్నారు. ఈ తెగులు నివాణకు తగినంత వరకే నత్రజని ఎరువులు వాడాలన్నారు. పొటాష్ ఎరువులను ఎకరానికి 40 కేజీలు చొప్పున రెండు దఫాలుగా అనగా చివరి దమ్ములో 20 కేజీలు చిరు పొట్ట దశలో 20 కేజీలు వాడాలని తెలిపారు. నేలకు ఎటువంటి హాని చేయని జీవన ఎరువులు వాడాలన్నారు.

CHANGE OF NAME

I, VASAMSETTI SRINIVAS, S/o Satyanarayana, Previously called VASAMSETTY SRINIVAS (Old Name) Resident of 1-46, Sundar Nagar Colony, Rollapalem Village, Amalapuram Mandal, Dr. B.R Ambedkar Konaseema District, Pincode - 533218. Now changed my name from **VASAMSETTY SRINIVAS** (Old Name) to **VASAMSETTI SRINIVAS** (New Name). Hence forth I will be called as **VASAMSETTI SRINIVAS** (New Name) for all purpose.

పాస్‌పోర్టు పడిపోయినది

కాకినాడ జిల్లా, రౌతులపూడి మండలం, రౌతులపూడి గ్రామ కాపురస్తులు వాసిరెడ్డి కృష్ణమూర్తి, డోర్ నెంబర్: 3-17/1, పాత బజార్, రౌతులపూడి యావన్మందికి తెలియజేయునది ఏమనగా, నా యొక్క పాస్‌పోర్టు నెంబర్ **B3628264,** తేదీ. 30-08-2001 (విశాఖపట్నం) కలది. ది. 02-08-2025వ తేదీన మా ఇంటి నుండి సినిమా థియేటర్ సెంటర్‌లో గల జిరాక్స్ షాపునకు వెళ్ళుచుండగా మార్గ మధ్యలో నా ఒరిజినల్ పాస్‌పోర్టు పడిపోయినది. ఎంత వెతికినను దొరకలేదు. కావున ఎవరికైనా దొరికినచో ఈ క్రింది అడ్రసుకు తెలియచేయగలరు.

వాసిరెడ్డి కృష్ణమూర్తి
S/o. వెంకన్న దొర, డోర్ నెంబర్: 3-17/1
పాత బజార్, రౌతులపూడి - 533446
కాకినాడ జిల్లా, సెల్: 8919991611

పాస్‌పోర్టు పడిపోయినది

రొట్టె బేబి, W/o. వీరభద్రరావు, డో.నెం. 1-358, ఎస్.సి.పేట, నరేంద్రపురం విలేజ్, రాజానగరం, తూ॥గో॥జిల్లాలో నివసిస్తున్న నాకు విశాఖపట్నం పాస్‌పోర్టు కార్యాలయం అధికారులు ది. 06-2-2014వ తేదీన **L6995846** నెంబరు గల పాస్‌పోర్టు మంజూరు చేసియున్నారు. సదరు పాస్‌పోర్టు నేను ది. 14-6-2025వ తేదీన నరేంద్రపురం నుండి రాజానగరం ఆటోలో వెళ్ళుచుండగా మార్గం మధ్యలో పడిపోయినది. కావున ఎవరికైనా దొరికినచో ఈ క్రింది ఫోన్ నెంబరుకు తెలియపర్చవలసిందిగా కోరుచున్నాను.

రొట్టె బేబి
సెల్: 6305103669

ఉత్సాహంగా ఎస్‌జిఎఫ్ ఆటల పోటీలు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

రాజమహేంద్రవరం ఎస్‌కెవిటి ప్రభుత్వ ఉన్నతా పాఠశాల ఆవరణలో జరుగుతున్న 69వ ఆంధ్రప్రదేశ్ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ పోటీలు ఉత్సాహంగా సాఉగుతున్నాయి. అంతర్ జిల్లాల బాక్సింగ్ చాంపియన్షిప్ 2025 నాలుగవ రోజు పోటీలు డిఇఒ కంది వాసుదేవరావు ఆధ్వర్యంలో జరిగాయి. అండర్-14, 17 బాలురు, అండర్-17 బాలికల విభాగంలో ఫైనల్ పోటీలు నిర్వహించారు. అనంతరం అండర్ 19,. బాలురు, బాలికల బా క్సింగ్ పోటీలు మొదలవుతాయని రీజినల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్.. జోన్ -2 జాన్సన్ తెలిపారు. రాష్ట్ర అబ్జర్వర్ల సమక్షంలో శాప్ నుంచి వచ్చిన రిఫరీస్ సమక్షంలో పోటీలు నిర్వహిస్తున్నామని ఎస్‌జిఎఫ్ జిల్లా సెక్రటరీలు ఎవిడి.ప్రసాదరావు, వి.భువనేశ్వరి తెలిపారు. ఈ పోటీలు తూర్పుగోదావరి జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం చైర్మన్, ప్రెసిడెంట్, సెక్రెటరీ, ట్రెజరర్ వ్యాయామ ఉపాధ్యాయుల, కోచ్‌లు, మేనేజర్లు పాల్గొన్నారు.

వైద్యులకు మద్దతు తెలుపుతున్న సిబ్బంది, ఆశాలు

వైద్యుల సమ్మెకు ఆరోగ్య సిబ్బంది మద్దతు

ప్రజాశక్తి-గోకవరం

వైద్యుల సమ్మెకు మద్దతుగా కొత్తపల్లి పిహెచ్‌సిలో వైద్య, ఆరోగ్య శాఖ ఉద్యోగులు నల్ల బ్యాడ్జిలు ధరించి విధులకు హాజరయ్యారు. ఇన్ సర్వీస్ కోటా పెంపునకు పిహెచ్‌సి వైద్యులు సమ్మె చేస్తున్న విషయం విదితమే. దీనికి వారు మద్దతు తెలిపారు. గోకవరం కొత్తపల్లి పిహెచ్‌సిల్లో ఆశాడేలను డా విఘ్నేశ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్ వైజర్ రాజేశ్వరి, ఎంఎల్‌హెచ్‌పిలు, ఎఎన్ఎంలు, హెల్త్ అసిస్టెంట్లు, ఆశాలు పాల్గొన్నారు.

సాయం అందిస్తున్న ఉపసర్పంచ్ రాంజీ

రోడ్డు ప్రమాద బాధితులకు ఆర్థిక సాయం

ప్రజాశక్తి-కడియం

ఇటీవల ప్రమాదంలో గాయపడిన కడియపులంక పంచాయతీ పరిధి వెంకాయమ్మ పేటకు చెందిన కర్రి సత్యనారాయణ కుటుంబానికి ఉపసర్పంచ్ పాఠంశెట్టి వెంకటరామారావు రూ.10వేల ఆర్థిక సాయాన్ని అందించారు. సత్యనారాయణ తన భార్య, ఇద్దరు పిల్లలతో కలిసి ద్విచక్ర వాహనంపై రంపచోడవరం వెళ్తుండగా గోకవరం వద్ద గుర్తు తెలియని వాహనం వెనకనుంచి ఢీకొంది. ఈ ప్రమాదంలో వారు తీవ్రంగా గాయపడ్డారు. కాకినాడ ఎమర్జెన్సీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న రాంజీ బాధితులను సోమవారం పరామర్శించి ఈ సాయం అందించారు. ఆయన వెంట పట్టా బాలు, వారా నగేష్, గొడ్డి సూర్యచంద్ర ఉన్నారు.

కానూరులో 'పోషణ్ మహా'

పెరవలి : కానూరులో సిడిపిఒ ఆశారాణి ఆధ్వర్యంలో సోమవారం పోషణ్ మహా కార్యక్రమాన్ని నిర్వహించారు. గర్భిణులకు సామూహిక సీమంతాలు, పిల్లలకు అన్నప్రాసనలు నిర్వహించారు. బాలింతలు, గర్భిణులకు పౌష్టికాహారం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచి భావన మధుపూర్ణచంద్, సూపర్‌వైజర్ వి.సరోజిని, జడ్‌పిటిసి సభ్యులు కొమ్మిశెట్టి రామాంజని, సొసైటీ ప్రెసిడెంట్ వాకలపూడి వీర్రాజు, ఎంపిటిసి కోలా లక్ష్మీసీతయ్యానాయుడు, వార్డు మెంబర్ బూరుగుపల్లి రాజు, ముళ్ళపూడి రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

వినతిపత్రం అందిస్తున్న ఫ్యాప్టో నాయకులు

బోధనేతర పనుల బహిష్కరణ

రాజానగరం : ఫ్యాప్టో పిలుపు మేరకు మండలంలో ఉపాధ్యాయులు బోధనేతర పనులను బహిష్కరించారు. అనంతరం రాజనగరం మండల విద్యాశాఖ అధికారులు శ్రీరామన్న దొర, జ్యోతి ప్రసాద్‌లకు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి దయానిది, శీను బాబు, విజయరత్నం, అనిల్, సంజీవ్, అప్పలరాజు, ఉషశ్రీ ఎస్‌టియు నాయకులు ధర్మరాజు, సుబ్రహ్మణ్యం, వీరబాబు, పవన్ పాల్గొన్నారు

ప్రజా సమస్యల పరిష్కారానికే పిజిఆర్ఎస్ : ఆర్‌డిఒ

కొవ్వూరు : ప్రజా సమస్యల పరిష్కారం కోసమే ప్రభుత్వం పిజిఆర్ఎస్‌ను నిర్వహిస్తుందని ఆర్‌డిఒ రాణిసుస్మిత తెలిపారు. సోమవారం ఆర్‌డిఒ కార్యాలయంలో నిర్వహించిన పిజిఆర్ఎస్‌లో ఆమె పాల్గొన్నారు. ప్రజల నుంచి వచ్చిన 9 అర్జీలను స్వీకరించారు. ప్రతి తహాశీల్దార్ కార్యాలయంలో నిర్వహించే పిజిఆర్ఎస్‌ను సద్వినియోగం చేసుకోవాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పారదర్శకంగా రుణాల మంజూరు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం రూరల్

కౌలు రైతులకు రుణాలు అందించడంలో పారదర్శకంగా వ్యవహరించాలని కలెక్టర్ కీర్తి చేకూరి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో 7వ జిల్లా కోఆపరేటివ్ డెవలప్‌మెంట్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో రైతులకు రుణాల మంజూరులో ఎదురవుతున్న అడ్డంకులు, భూముల మార్టిగేజ్ ప్రక్రియ, కౌలు రైతుల గుర్తింపు వంటి అంశాలను సమీక్షించారు. కౌలు రైతులకు సకాలంలో పంట రుణాలు అందేలా సహకార సంస్థలు, బ్యాంకులు సమన్వయంగా పని చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. యజమాని రైతులు ఉన్న చోట కౌలు రైతులకు పంట రుణాలు తప్పనిసరిగా ఇవ్వాలన్నారు. రుణాల మంజూరులో పారదర్శకతతో పాటూ ఎన్‌పిఎలు లేకుండా సమగ్ర ప్రణాళిక ప్రకారం ముందుకు సాగాలని ఆదేశించారు. భూములపై మార్టిగేజ్ ప్రక్రియ సులభతరం చేయాలని, సహకార సంఘాలు రైతులకు మార్గదర్శకత్వం ఇవ్వాలని ఆమె సూచించారు. అలాగే, సిసిఆర్‌సి కార్డులున్న కౌలు రైతులకు రూ.2 లక్షల నుంచి రూ.5 లక్షల వరకు పంట రుణాలు మంజూరు చేయడం లక్ష్యంగా పెట్టుకోవాలన్నారు. సహకార బ్యాంకులు సభ్యత్వ రుసుము చెల్లించిన కౌలు రైతులకు రుణాలు మంజూరు చేయాలని ఆమె సూచించారు. రైతులు, భూ యజమానులు పరస్పర అవగాహనతో వ్యవహరించి సహోద్యంగా రుణాల మంజూరును సులభతరం చేయాలన్నారు.

జాయింట్ కలెక్టర్ వై. మేఘా స్వరూప్ మాట్లాడుతూ, సహకార బ్యాంకులు, డిసిసిబి శాఖలు కౌలు రైతుల రుణాల మంజూరులో స్వచ్ఛందంగా ముందుకు రావాలని సూచించారు. రైతుల ఆర్థిక స్థితి బలోపేతం అవ్వడానికి, వడ్డీ భారం తగ్గేందుకు సహకార రంగం కీలక పాత్ర పోషించాలన్నారు. అన్ని రుణాలు నిజమైన అర్హులకు మాత్రమే చేరేలా పర్యవేక్షణ క్రమం తప్పకుండా జరగాలని తెలిపారు. సహకార, వ్యవసాయ, పశుసంవర్ధక, పంచాయతీరాజ్ శాఖల అధికారులు గౌతమి కోఆపరేటివ్ సూపర్ బజార్‌లో ఉన్న భూ సమస్యలపై వివరించారు. ఆ స్థలానికి సంబంధించిన లీజు ఒప్పందం, బకాయిలు, కోర్టు వ్యవహారాలు, మరియు ఆస్తుల రక్షణ చర్యలపై వివరించారు. ఆర్థిక నష్టం నివారించేందుకు, లీజు అమలులో లోపాలను పరిశీలించేందుకు సెక్షన్ 52 కింద తనిఖీ జరుగుతోందని అధికారులు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా సహకార అధికారి ఎం.వెంకటరమణ, జిల్లా వ్యవసాయ అధికారి ఎస్.మాధవరావు, జిల్లా పశు సంవర్ధక అధికారి టి.శ్రీనివాసరావు, పంచాయతీ రాజ్ ఎస్ఇ బాలకృష్ణ, తూర్పు మరియు పశ్చిమ గోదావరి జిల్లాల డిసిసిబి బ్యాంకు అధికారులు, సిఇఒలు మాధవి, ప్రవీణ్ కుమార్, గౌతమి సూపర్ బజార్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ప్రకటన

తూర్పు గోదావరి జిల్లా, నిడదవోలు మండలం, నిడదవోలు పట్టణం, కాకి వారి వీధి కాపురస్తులు కాకి యర్రయ్య గారి కుమారుడు తిరుపతి బాబు గారికి చెందిన దస్తావేజు నెంబరు 60/1998 గా రాసిన వీలునామా ఒరిజినల్ కాపీ ది.08-10-2025 వ తేదీన వారి ఇంటి వద్ద నుండి మున్సిపల్ ఆఫీసు వద్ద ఉన్న జిరాక్సు షాపు వద్దకు జిరాక్సు తీయించు నిమిత్తం వచ్చుచుండగా మార్గమధ్యములో పడిపోయినది. ఆ ఒరిజినల్ దస్తావేజులు ప్రకారం ఆ ఆస్థికి మా క్లయింటు అయిన కాకి తిరుపతి బాబు సర్వహక్కుదారులై ఉన్నారు. అందువల్ల దీనికి సంభందించి ఎటువంటి లావాదేవీలు మా క్లయింటు తప్ప ఇతరులు ఎవ్వరు చేసినా అవి చెల్లుబాటుకావని ఆ దస్తావేజులు దొరికిన వారు వెంటనే ఈ దిగువ చిరునామాలో అందచేయవలసిందిగా తెలియచేస్తున్నాము.

చిరునామా : కాకి తిరుపతి బాబు, తండ్రి : యర్రయ్య, కాకి వారి వీధి, నిడదవోలు పట్టణం, నిడదవోలు మండలం, తూర్పు గోదావరి జిల్లా, సెల్ : 9618008432.

తేది: 12-10-2025
నిడదవోలు

యన్.భాస్కరరావు, M.Com, B.L.
అడ్వకేట్, నిడదవోలు
సెల్ : 93940 54561

In the Court of the III Additional Senior Civil Judge at Kakinada
A.S. No. 153/2019

Between:
Sundarapalli Srinivasa Rao and another ...Appellants
AND
Sundarapalli Durga Rao and others ...Respondents

To:
R-3: Peruri Kanakam, W/o. (late) Krishna, Hindu, House wife, D.No. 10-53, Satya Durga Nagar, Toorangi, Kakinada.

పై నంబరు అప్పీలు దావాలో 3వ రెస్పాండెంటు అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టు వారు మీ హాజరు నిమిత్తం **ది. 22-10-2025వ తేదీకి వాయిదా వేసినారు. మీరు ఆరోజు ఉదయం గం॥ 10.30 ని॥లకు** పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని, మీ వకీలు గారి ద్వారా గాని హాజరై మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని ఎడల పై అప్పీలు మీ పరోక్షమున తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

బోయనపల్లి రాధాకృష్ణ
ఎ.అనిల్‌కుమార్ రాజా, అడ్వకేట్స్
జవహర్ వీధి, సూర్యారావుపేట
కాకినాడ, సెల్: 9440323951

మహారాజశ్రీ 4వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం
O.S. No. 525/2024 in **I.A. No. 194/2024**

Between:
Akula Prabhakar
Akula Suresh ...Petitioners/ Plaintiffs
AND
Premalatha Javar and Others ...Respondents/ Defendants

To:
Premalatha Javar, Hindu, age 58 yrs, D.No. 9-11-27, Opp: Ganesh Hotel, Isukaveedhi, Rajamahendravaram.

పై నెంబరు దావాలో I.A. 194/2024 Interim Injunction పిటీషను పై కోర్టులో పిటీషనర్స్ దాఖలు చేయడమైనది. సదరు పిటీషనులో 1వ రెస్పాండెంట్ అయిన మీకు ఎన్నిసార్లు నోటీసులు పంపినను తీసుకోనందున పై కోర్టు వారు పేపరు ప్రకటన ఆర్డరు వేసియున్నారు. కావున **ది. 23-10-2025 సం॥రం తేదీ ఉదయం 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై దావాలో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేనియెడల సదరు దావాను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

రాజమండ్రి 13-10-2025
కె.ఎస్.భూలోకేశ్వరరావు (భూలోక్)
అడ్వకేట్, రాజమండ్రి

మహారాజశ్రీ 4వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం
O.S. No. 525/2024 in **I.A. No. 66/2025**

Between:
Akula Prabhakar
Akula Suresh ...Petitioners/ Plaintiffs
AND
Premalatha Javar and Others ...Respondents/ Defendants

To:
Premalatha Javar, Hindu, age 58 yrs, D.No. 9-11-27, Opp: Ganesh Hotel, Isukaveedhi, Rajamahendravaram.

పై నెంబరు దావాలో I.A. 66/2025, నెలసరి అద్దె డిపాజిట్ చేయు నిమిత్తం పిటీషనర్స్ పై కోర్టులో పిటీషను దాఖలు చేయడమైనది. సదరు పిటీషనులో 1వ రెస్పాండెంట్ అయిన మీకు ఎన్నిసార్లు నోటీసులు పంపినను తీసుకోనందున పై కోర్టు వారు పేపరు ప్రకటన ఆర్డరు వేసియున్నారు. కావున **ది. 23-10-2025 సం॥రం తేదీ ఉదయం 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై దావాలో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేనియెడల సదరు దావాను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

రాజమండ్రి 13-10-2025
కె.ఎస్.భూలోకేశ్వరరావు (భూలోక్)
అడ్వకేట్, రాజమండ్రి

మహారాజశ్రీ 4వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం
O.S. No. 525/2024

Between:
Akula Prabhakar
Akula Suresh ...Plaintiffs/ Petitioners
AND
Premalatha Javar and Others ...Defendants/ Respondents

To:
Premalatha Javar, Hindu, age 58 yrs, D.No. 9-11-27, Opp: Ganesh Hotel, Isukaveedhi, Rajamahendravaram.

పై నెంబరు O.S. 525/2024 లో పిటీషనర్స్ ప్రతివాదులపై పై కోర్టులో పర్మినెంట్ ఇంజెక్షన్ దాఖలు చేయడమైనది. 1వ ప్రతివాది అయిన మీకు ఎన్నిసార్లు నోటీసులు పంపినను తీసుకోనందున పై కోర్టు వారు పేపరు ప్రకటన ఆర్డరు వేసియున్నారు. కావున **ది. 23-10-2025 సం॥రం తేదీ ఉదయం 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై దావాలో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేనియెడల సదరు దావాను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

రాజమండ్రి 13-10-2025
కె.ఎస్.భూలోకేశ్వరరావు (భూలోక్)
అడ్వకేట్, రాజమండ్రి

మహారాజశ్రీ కాకినాడ 6వ అడిషినల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
E.P.No.52/2025
OS.No.1181/2019

Between:-
యరమాటి సుబ్బన్నరావు చౌదరి వగైరా ...DHRs
మరియు
పసల సత్యన్నారాయణ వగైరా ...JDRs

To.
1వ JDR:- Pasala Satyanarayana, S/o.Veerraju 57years, Business, Resident of Flat No.301, ZOHA Residency, D.No.13-2-9, Latchiraju Street, Surya Rao Peta, Kakinada.
2వ JDR:- Pasala Baby Rani, W/o. Satyanarayana, 53years, House Wife, Resident of Flat No.301, ZOHA Residency, D.No.13-2-9, Latchiraju Street, Surya Rao Peta, Kakinada.
3వ JDR:- Pasala Priyanka, D/o. Satyanarayana 30years, Student, Resident of Flat No.301, ZOHA Residency, D.No.13-2-9, Latchiraju Street, Surya Rao Peta, Kakinada.

పై నెంబరు E.P. లో పైన తెలిపిన JDRs కు పై కోర్టు వారి ఆర్డరు ప్రకారం కోర్టు వారి ద్వారాను, పోస్టల్ ద్వారాను ఎన్నిసార్లు ఆర్డరు 21 రూల్ 64 మరియు 66 నోటీసులు(వేలం నోటీసులు) పంపించినను తీసుకొనక కాలయాపన చేయుచున్నందు వలన సదరు పైన తెలిపిన 1టు3 JDRs పై కోర్టు వారి ఎదుట **ది.22-10-2025వ** తేది ఉదయం **గం॥10.30ని॥లకు** హాజరయి ఆక్షేపణలు వున్న ఎడల తెలియపర్చు కోవలెను. లేనిఎడల మీ పరోక్షమునందు తీర్మానించబడునని యిందుమూలముగా తెలియచేయడమైనది.

మెర్ల సూర్యనారాయణ
మల్లంపల్లి సర్వేశ్వరరావు
కాకినాడ 09-10-2025
అడ్వకేట్స్, కాకినాడ
సెల్.9848265645

ప్రకటన

మహారాజశ్రీ కొవ్వూరు 9వ అడిషినల్ డిస్ట్రిక్ట్ జడ్జి వారి కోర్టులో
E.P.No. 53/2025 in A.C.No. 181/2023

M/s. శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్
Formerly M/s. శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ Co-Ltd. జంగారెడ్డిగూడెం బ్రాంచ్
Rep. by GPA Holder ...DHR
Vs
గడిమి భానుశ్రీ ...JDR

1st JDR:
గడిమి భానుశ్రీ, W/o. సురేంద్ర, వయస్సు 31 సం॥లు, స్త్రీ, D.No: 17-5A, రాములమ్మ చెలక, సాలిపేట, జంగారెడ్డిగూడెం.
వాయిదా: 22-10-2025

పై నెంబరు E.P లో 1st JDR అయిన మీ పై Award బాకీ రాబట్టుకొనే నిమిత్తం మీ తాలూకు E.P షెడ్యూలు ఆస్థి జప్తు చేయించమని దాఖలు చేసిన E.P లో U/R 21 Rule 54 CPC Notice కోర్టు ద్వారా Post ద్వారా పంపించియున్నాను. మీరు ఉద్దేశ్యపూర్వకంగా Avoid చేయుచున్నందున కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం ఈ నెంబరు EP లో 1st JDR అయిన మీరు **ది. 22-10-2025 వ తేదీన ఉదయం గం. 10:30 ని॥లకు** లగాయితు పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని, లేదా వకీలు ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు తెలియజేయగలరు. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడును.

M.S.S. CHAKRAPANI
కొవ్వూరు ది. 13-10-2025
Advocates, Kovvur
Cell: 93476 25845

మహారాజశ్రీ కొవ్వూరు ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో
I.A. 86/2022, O.S. 115/2022

Between:
పిటీషనరు(వాది):
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కొవ్వూరు మెయిన్ బ్రాంచి, కొవ్వూరు
AND
రెస్పాండెంట్లు (ప్రతివాద్లు):
శ్రీమతి కొచ్చెర్లకోట ఉష మరియు 2 ఇతరులు

To:
1. Kotcherlakota Usha, W/o. late Subrahmanyam, Door No. 3-92/1, Arikirevula, Kovvuru Mandal, E.G.Dist.,
2. Master K.L.S.Bhuvanesh, S/o. late Subrahmanyam.
3. Master K.S.P.Shanmukham, S/o. late Subrahmanyam.

2, 3 రెస్పాండెంట్లు (ప్రతివాద్లు) మైనర్లు అయినందున గార్డియన్ తల్లి 1వ రెస్పాండెంటు (ప్రతివాది) శ్రీమతి కొచ్చెర్లకోట ఉష, W/o. late సుబ్రహ్మణ్యం, డోర్ నెం. 3-92/1, ఆరికిరేవుల, కొవ్వూరు మండలం, తూ॥గో॥జిల్లా.

పై నెంబరు పిటీషను I.A. 86/2022 ను పిటీషనరు (వాది) 1 టు 3 రెస్పాండెంట్లు (ప్రతివాద్లు)పై 2, 3 రెస్పాండెంట్లుకి గార్డియన్‌గా 1వ రెస్పాండెంటుని Appoint చేయించమని 1వ రెస్పాండెంటు అందులకు అంగీకరించని యెడల కోర్టు గార్డియన్‌ను Appoint చేయించమని కోర్టు ద్వారా మరియు పోస్టు ద్వారా ఎన్నిసార్లు 1 టు 3 రెస్పాండెంట్లుకి నోటీసులు బేటాలు కట్టినప్పటికిన్నీ మీకు అమలు కానందున శ్రీ కోర్టు వారు సబ్‌స్టిట్యూట్ సర్వీసు ద్వారా ఆర్డరు వేసివున్నారు. కావున పై నెంబరు పిటీషనులో మీకు ఏమైనా అభ్యంతరములు ఉన్న ఎడల మీరు **ది. 28-10-2025వ తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** పై కోర్టు వారి ఎదుట హాజరై తెలియపరచుకొన వలెను. లేనిచో మీ పరోక్షమున తీర్మానించడమగును.

MADDIPATI SRINIVAS, Advocate
Kovvur, Cell: 9346650165